అక్షర టైమ్స్

# ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు

**జూలై 18, 19వ తేదీలలో నంద్యాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు**

**జూలై 11వ తేదీ రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు చెస్ ఎంపిక పోటీలు**

**రాష్ట్రస్థాయి చెస్ పోటీల కరపత్రాలు విడుదల చేసిన నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**



**నంద్యాల,జులై08.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, నంద్యాల జిల్లా సంఘం నిర్వహణలో ఈనెల 18, 19వ తేదీలలో నంద్యాల ఎస్బిఐ కాలనీలో ఉన్న రామకృష్ణ పిజి కళాశాలలో రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలు ఈనెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా బుధవారం రామకృష్ణ డిగ్రీ కళాశాలలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, జిల్లా సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్, నంద్యాల జిల్లా చెస్ సంఘం చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్రస్థాయి పోటీల కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి, డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో జరుగుతున్న సీనియర్ చెస్ పోటీలలో విజేతలుగా నిలిచిన వారు జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటారని తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే నంద్యాల జిల్లా జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 11వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఏటా ఒక రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నంద్యాలలో నిర్వహిస్తున్నామని, నంద్యాలలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ చెస్ పోటీలలో, ఆసక్తి ఉన్న చెస్ క్రీడాకారులందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఏపీ చెస్ వెబ్సైట్ ద్వారా క్రీడాకారులు ఎంట్రీలు నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలు 9010451585 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సందీప్,మేడా చంద్రశేఖర్, జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# నంద్యాలలో ఘనంగా వైఎస్సార్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ- తరలివచ్చిన జనసంద్రం







**నంద్యాలలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం**

**రానున్నది జగనన్న పాలన,రాజన్న రాజ్యం**

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ధీమా**

**కుట్రలతో విగ్రహాలు తొలగించగలరు.. ప్రజల గుండెల్లోని రాజన్నను చెరపలేరు: శిల్పా రవి రెడ్డి**

**2.౦ మొదలైంది.. జగనన్న పాదయాత్రతో బ్లాక్ బస్టర్ హిట్ ఖాయం: శిల్పా రవి రెడ్డి**

**నంద్యాల,జులై08.అక్షర టైమ్స్:** నంద్యాల జిల్లా కేంద్రం శ్రీనివాస సెంటర్ నందు నేడు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్యవిగ్రహాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఎర్రబోతుల,మాజీ ఎమ్మెల్యేలు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నందికోట్కూర్ ఇంచార్జ్ డా. ధారా సుధీర్, ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్సీ చైర్మన్ డాక్టర్ నౌమన్, శిల్ప భువనేశ్వర్ రెడ్డి ,వైసీపీ ముఖ్యనేతలు కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ కు చేరుకోవడం జరిగింది. వైసీపీ నేతలు డా. వైఎస్సార్ కాంస్యవిగ్రహానికి గజమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా శ్రీనివాస సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం నేతలంతా కలిసి వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, మహానేత విగ్రహ ఆవిష్కరణకు అశేష జనవాహిని తరలిరావడమే వైఎస్సార్‌పై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. డాక్టర్ వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరువలేదని.. ఆయన బాటలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, సంక్షేమం అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. నంద్యాలలో ఈ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇక్కడున్న వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఇక ఇక్కడ విగ్రహం ఏర్పాటు కాదేమో అని కొందరు భావించారని, కానీ ఫైబర్ విగ్రహం స్థానంలో మరింత పటిష్టమైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి చూపించామన్నారు. “కుట్రలు పన్ని మహానేత విగ్రహాన్ని తీసేయగలిగారేమో కానీ.. ప్రజల గుండెల్లో ఉన్న రాజన్నను ఎవ్వరూ చెరపలేరన్నారు. 2009లో మరణించిన నేతకు 2026లో కూడా ఇంతమంది అభిమానులు ఉన్నారంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థం చేసుకోవచ్చని.” అని శిల్పా రవి రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేవలం మూడు సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉందని.. ఇప్పటికే మొదటి హాఫ్ (సగం కాలం) పూర్తయిందని, రెండో హాఫ్ మొదలైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రతో పార్టీ ‘బ్లాక్ బస్టర్ హిట్’ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో నంద్యాల నుంచే విజయప్రస్థానం మొదలుపెట్టి.. జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని తీరుతామని సవాల్ విసిరారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు నంద్యాల పట్టణ ప్రజలకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పరిశీలకుడు పి పి మధుసూదన్ రెడ్డి, డోన్ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళ జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, స్టేట్ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, స్టేట్ లీగల్ సెల్ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మభూన్నిసా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర రెడ్డి, ఎంపీపీలు ఆర్థర్ సైమన్, శెట్టి ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ అమృతరాజు, రసూల్ ఆజాద్, టైలర్ శివ,టి వి రమణ, కారు రవికుమార్, దేవ నగర్ భాష, శివనాగిరెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ లీగల్ సెల్ సభ్యులు మాజీ కౌన్సిలర్స్, వైసీపీ ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నంద్యాలలో ఘనంగా వైఎస్సార్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ- తరలివచ్చిన జనసంద్రం

నంద్యాలలో మళ్లీ వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తాం రానున్నది జగనన్న పాలన,రాజన్న రాజ్యం

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ధీమా

కుట్రలతో విగ్రహాలు తొలగించగలరు.. ప్రజల గుండెల్లోని రాజన్నను చెరపలేరు: శిల్పా రవి రెడ్డి

2.౦ మొదలైంది.. జగనన్న పాదయాత్రతో బ్లాక్ బస్టర్ హిట్ ఖాయం: శిల్పా రవి రెడ్డి

నంద్యాల,జులై08.అక్షర టైమ్స్: నంద్యాల జిల్లా కేంద్రం శ్రీనివాస సెంటర్ నందు నేడు దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర రెడ్డి కాంస్యవిగ్రహాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఎర్రబోతుల,మాజీ ఎమ్మెల్యేలు బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, నందికోట్కూర్ ఇంచార్జ్ డా. ధారా సుధీర్, ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్సీ చైర్మన్ డాక్టర్ నౌమన్, శిల్ప భువనేశ్వర్ రెడ్డి ,వైసీపీ ముఖ్యనేతలు కలిసి ఘనంగా ఆవిష్కరించారు. ముందుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహం నుండి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల భారీ ర్యాలీగా బయలుదేరి శ్రీనివాస సెంటర్ కు చేరుకోవడం జరిగింది. వైసీపీ నేతలు డా. వైఎస్సార్ కాంస్యవిగ్రహానికి గజమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి నివాసం నుండి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు భారీ ర్యాలీగా శ్రీనివాస సెంటర్‌కు చేరుకున్నారు. అనంతరం నేతలంతా కలిసి వైఎస్సార్ విగ్రహానికి గజమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ, మహానేత విగ్రహ ఆవిష్కరణకు అశేష జనవాహిని తరలిరావడమే వైఎస్సార్‌పై ఉన్న అపారమైన అభిమానానికి నిదర్శనమన్నారు. డాక్టర్ వైఎస్సార్ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ మరువలేదని.. ఆయన బాటలోనే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారని, సంక్షేమం అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. నంద్యాలలో ఈ భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రత్యర్థులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో ఇక్కడున్న వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేసి, ఇక ఇక్కడ విగ్రహం ఏర్పాటు కాదేమో అని కొందరు భావించారని, కానీ ఫైబర్ విగ్రహం స్థానంలో మరింత పటిష్టమైన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసి చూపించామన్నారు. “కుట్రలు పన్ని మహానేత విగ్రహాన్ని తీసేయగలిగారేమో కానీ.. ప్రజల గుండెల్లో ఉన్న రాజన్నను ఎవ్వరూ చెరపలేరన్నారు. 2009లో మరణించిన నేతకు 2026లో కూడా ఇంతమంది అభిమానులు ఉన్నారంటే ఆయన ఎంత గొప్ప నాయకుడో అర్థం చేసుకోవచ్చని.” అని శిల్పా రవి రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కేవలం మూడు సంవత్సరాల వ్యవధి మాత్రమే ఉందని.. ఇప్పటికే మొదటి హాఫ్ (సగం కాలం) పూర్తయిందని, రెండో హాఫ్ మొదలైందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టబోయే పాదయాత్రతో పార్టీ ‘బ్లాక్ బస్టర్ హిట్’ కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో నంద్యాల నుంచే విజయప్రస్థానం మొదలుపెట్టి.. జిల్లాలోని 7 నియోజకవర్గాలతో పాటు పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకుని తీరుతామని సవాల్ విసిరారు. ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు మరియు నంద్యాల పట్టణ ప్రజలకు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం పరిశీలకుడు పి పి మధుసూదన్ రెడ్డి, డోన్ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి, నంద్యాల పరిశీలకుడు సూర్యనారాయణ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, స్టేట్ మహిళ జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, స్టేట్ రైతు విభాగం సెక్రటరీ రత్నబాబు చౌదరి, స్టేట్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ శంకర్ నాయక్, స్టేట్ లీగల్ సెల్ సభ్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ మభూన్నిసా, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ రెడ్డి, వైసిపి జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు విజయ శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మహేశ్వర రెడ్డి, ఎంపీపీలు ఆర్థర్ సైమన్, శెట్టి ప్రభాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి జిల్లా కార్యవర్గ సభ్యులు అనిల్ అమృతరాజు, రసూల్ ఆజాద్, టైలర్ శివ,టి వి రమణ, కారు రవికుమార్, దేవ నగర్ భాష, శివనాగిరెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ లీగల్ సెల్ సభ్యులు మాజీ కౌన్సిలర్స్, వైసీపీ ఇన్చార్జిలు, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తక్షణ ఫిర్యాదే ప్రాణ రక్షణ

**తప్పిపోయిన వారికోసం వెంటనే పోలీసులను ఆశ్రయించండి: ఎస్సై విద్య శ్రీ**



**ఆదోని,జులై08.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం తప్పిపోయిన ఓ బాలుడిని పోలీసులు అత్యంత చాకచక్యంగా గాలించి 24 గంటల్లోపే గుర్తించి, సురక్షితంగా అతని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల వేగవంతమైన చర్యలతో బాలుడు క్షేమంగా దొరకడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. తమ కుమారుడిని సురక్షితంగా అప్పగించిన పెద్ద తుంబలం ఎస్సై విద్య శ్రీ తో పాటు పోలీస్ సిబ్బందికి బాలుడు తల్లిదండ్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విద్య శ్రీ మాట్లాడుతూ, పిల్లలు లేదా ఇతర వ్యక్తులు ఎవరైనా తప్పిపోయినట్లయితే ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. సి సి టీవీ 360 యాప్ సహాయంతో తప్పిపోయిన వారి ఆచూకీ వేగంగా గుర్తించే అవకాశం ఉందని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా వెంటనే సమాచారం అందిస్తే సత్వర చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ సహజమే సేవలు చిరస్మరణీయం

**సేవలతో ఖాతాదారుల మనసును గెలిచిన బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్ర**




**ఆదోని,జూలై08.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అంటే కేవలం లావాదేవీలకే పరిమితమే కాకుండా, ప్రజలకు నమ్మకం, భరోసా కల్పించి సేవ కేంద్రంగా మార్చిన అధికారి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్ర. రైతు సోదరులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, చిరు వ్యాపారస్తులకు అవసరమైన సమయంలో రుణాలు, ఆర్థిక సలహాలు అందిస్తూ వారి అభివృద్ధికి అండగా నిలుస్తూ. రుణాల మంజూరులో పారదర్శకత, ఖాతాదారులతో ఆత్మీయంగా మెలగడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమూలు లో చురుకైన పాత్ర పోషించడం ద్వారా బ్యాంకుకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు. రైతుల వ్యవసాయ అవసరాలు, మహిళసంఘాల ఆర్థిక స్వావలంబన, చిన్న వ్యాపారాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి స్థానికంగా ప్రశంసలు అందుకున్నాడు. బ్యాంకుకు వచ్చిన ప్రతి ఖాతాదారున్ని అప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయడమే వారు ప్రత్యేకతగా నిలిచారు. దీంతో ఖాతాదారుల్లో బ్యాంకు పై విశ్వాసం మరింత పెరిగి, కొత్త ఖాతాలు, పొదుపు, రుణాల వినియోగం కూడా గణనీయంగా పెరిగినట్లు స్థానికులు చెప్పుకుంటున్నారు. బదిలీ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో సహజమైన ప్రక్రియే. అయితే విధి నిర్వహణలో నిజాయితీ, అంకిత భావంతో సేవలందించిన అధికారులను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. అలాంటి సేవ భావంతో బ్యాంకుకు మంచి పేరు తీసుకొచ్చిన బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్రకు బదిలీ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది, గ్రామస్తులు కలిసి బ్యాంక్ మేనేజర్ రాఘవేంద్ర కు శాలువా కప్పి పూజ శ్రీ గురు రాఘవేంద్ర చిత్రపటం అందజేసి సేవలను కొనియాడుతో ప్రశంసలతో సత్కరించారు. రాఘవేంద్ర చేసిన సేవలు అందరికీ ఆదర్శంగా నిలుస్తావని పలువురు అభినందించారు.

# బీసీ సంక్షేమ హాస్టల్ లో దరఖాస్తు చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్



**ఆదోని,జూలై08.అక్షర టైమ్స్:-** భారతి విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ హాస్టల్ లో దరఖాస్తు చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ లో వసతి కల్పించాలని ఆదోని పట్టణంలో సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి (ఏబిసిడబ్ల్యుఓ) మాదప్ప కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ శశిధర్,మాట్లాడుతూ బీసీ హాస్టల్ లో విద్యార్థులకు హాస్టల్లో సీట్లు లేకపోవడం వల్ల విద్యను మధ్యలోనే ఆపేసిన పరిస్థితి కనబడుతుంది ఆదోని వెనుకబడిన ప్రాంతం కావున పేద విద్యార్థులు దిష్టిలో ఉంచుకొని హాస్టల్లో దరఖాస్తు చేస్తున్న ప్రతి ఒక్క విద్యార్థికి హాస్టల్ సిటీ ఇవ్వాలని డిమాండ్ డిమాండ్ చేయడమైంది.అదేవిధంగా బీసీ హాస్టల్ లో ప్రతినెల మెడికల్ క్యాంప్ నిర్వహించాలని అదేవిధంగా బిసి హాస్టల్ లో నెలకున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీసీ హాస్టల్ సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వీరేష్ ,లోకేష్ , ఉత్తేజ్, చిరు, ఉమాకాంత్, రాజు, మహేష్, హేమంతు, పాల్గొన్నారు

# ఒక్క రూపాయికే రుచికరమైన ప్లేట్ చపాతి, కర్రి,పప్పు,నాన్యతక

**రమ్మై భోజనం పంపిణీ**

**నిరంతరప్రాయంగా కొనసాగున్నాయి**

**గోళ్ళ రాజేష్ సేవా కార్యక్రమాల నిర్వాహకులు నూర్ భాషా**






**నంద్యాల,జులై08.అక్షర టైమ్స్:-** నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒక్క రూపాయికే పేట్ చపాతి,కర్రి,పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన కరమైన భోజనం ప్రజలకు మీనాక్షి దేవి అమ్మవారి దీవెనలతో నంద్యాల ప్రజలందరి ప్రేమ, అభిమానులతో నిరంతరాయంగా కొనసాగుతున్నాయని గోళ్ళ రాజేష్ సేవా కార్యక్రమాల నిర్వహకులు సీనియర్ ఇప్పుడా నూర్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత సామాజిక సేవకుడు గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్న విషయం గుర్తు చేశారు. అందులో భాగంగా 1రూపాయికే చపాతి,కర్రీ, పప్పు,ఒక్క రూపాయికే రుచికరమైన నాణ్యత కరమైనటువంటి భోజనం పంపిణీ కార్యక్రమం ఆ జగన్మాత మీనాక్షి దేవి ఆశీస్సులతో నంద్యాల నియోజకవర్గ ప్రజల ఆప్యాయత ఆదర అభిమానాలతో ప్రజలందరికీ సంఘమిత్ర పక్కన ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఒక రూపాయికే ప్లేట్ చపాతి, మరియు ఒక రూపాయికి రుచికరమైన భోజనం పంపిణీ,అదేవిధంగా గోళ్ళ రాజేష్ ఏర్పాటు చేసిన మొబైల్ క్యాంటీన్ ద్వారా ప్రతిరోజు నంద్యాల పట్టణంలోని ప్రధాన కూడల్లలలో సంచరిస్తూ మొబైల్ క్యాంటీన్ ద్వారా ఆకలిగా ఉన్న ప్రతి ఒక్కరికి కేవలం ఒక్క రూపాయికే రుచికరమైన ప్లేట్ చపాతి కర్రి పప్పు నాన్యతకరమై భోజనం పంపిణీ చేస్తూ కడుపు నింపుతూ మానవత్వానికి ప్రతీకగా నిలిచారు గోళ్ళ రాజేష్ అన్నారు. గోళ్ళ రాజేష్ పై నంద్యాల నియోజకవర్గ ప్రజలందరూ ఇంత ప్రేమ అభిమానాలు వారందరి ఆశీస్సులు ఇలాగే గోళ్ళ రాజేష్ పై కొనసాగాలని రానున్న కాలంలో గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో మరికొన్ని నూతన సంక్షేమ పథకాలు సేవా కార్యక్రమాలు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగబోతున్నాయని ఈ సందర్భంగా నూర్ భాషా తెలిపారు. ఈ సందర్భంగా భోజనం చేసిన కొందరు మహిళలు మాట్లాడుతూ ఈ కాలంలో కడుపులో పుట్టిన బిడ్డలే తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు అలాంటిది మహానుభావుడు రూపాయికే అందరు కడుపు నింపుతున్నందుకు మూల రాజేష్ ను మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

# మహానేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**ఇడుపులపాయలో వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఘనంగా నివాళులు**

**పోతిరెడ్డి మహేష్, వైఎస్సార్సీపీ నాయకుల నివాళులు**



**వేంపల్లె,జూలై08.అక్షర టైమ్స్:-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి, మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఇడుపులపాయ గ్రామ పంచాయతీ వైఎస్సార్సీపీ యువజన అధ్యక్షుడు పోతిరెడ్డి మహేష్, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి మహేష్ మాట్లాడుతూ మహానేత వైఎస్ఆర్ పేదల సంక్షేమానికి విశేష కృషి చేసిన నాయకుడని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందించడంతో పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించి అండగా నిలిచారని కొనియాడారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారని, డ్వాక్రా మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేశారని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పోతిరెడ్డి మహేష్ పేర్కొన్నారు. అనంతరం వైఎస్ఆర్ ఘాట్ వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు సాయినాథ్, రామసుబ్బయ్య, అన్నయ్య, పోతిరెడ్డి విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు





**బ్రహ్మంగారిమఠం,జులై08.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని ఐదు రోడ్ల కూడలిలో మహానేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు మండల వైఎస్ఆర్సిపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్ వైయస్సార్, జగన్మోహన్ రెడ్డి నాయకత్వం , అవినాష్ రెడ్డి ,శెట్టిపల్లి రఘురామిరెడ్డి, నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. ఆ మహానేత గురించి గుర్తుచేసుకొని కొనియాడారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉప అధ్యక్షుడు ఎత్తపు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సిపి మైదుకూరు నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు బండి సుబ్బరాజ, వైఎస్ఆర్సిపి మండల యువ నాయకుడు పసుపులేటి వెంకటేష్, మాజీ సర్పంచ్ భూమిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యత్తపు సుదర్శన్ రెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు బి.ఎస్ నారాయణరెడ్డి, మండలం వైఎస్ఆర్సిపి నాయకులు తిప్పన నాగార్జున నాయుడు, చంద్ర ఓబుల్ రెడ్డి, భూమిరెడ్డి రమణారెడ్డి, గంగిరెడ్డిపల్లి కృష్ణారెడ్డి, రామలింగారెడ్డి, రామ మోహన్ రెడ్డి, భూమిరెడ్డి గంగిరెడ్డి, ముత్యాల రామచంద్రారెడ్డి, సిద్ధారెడ్డి ,నరసింహా రెడ్డి, ధర్మిశెట్టి వీర, మల్లికార్జున రెడ్డి మండల ఉప యువ నాయకులు రమ శీను, యువ నాయకులు ప్రభాస్ , జగదీష్, చెన్నకేశవరెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని ప్రతి రైతు కుటుంబానికి వర్తింప చేయాలి

**రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి విజ్ఞప్తి**



**వేంపల్లె,జూలై08.అక్షర టైమ్స్:-** వ్యవసాయ రుణాల మాఫీ పథకాన్ని కేవలం అమరావతి ప్రాంత రైతులకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి రైతు కుటుంబానికి వర్తింప చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు లభించక, ఎరువుల ధరలు పెరగడంతో రైతులపై భారం పెరిగిందన్నారు. అమరావతిలో రెండో విడత భూ సమీకరణ కోసం భూములు ఇస్తున్న ఏడు గ్రామాల రైతు కుటుంబాలకు రూ.1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ నిర్ణయాన్ని రాష్ట్రంలోని అన్ని రైతు కుటుంబాలకు వర్తింప చేసి ప్రతి రైతు కుటుంబానికి రూ.1.50 లక్షల వరకు వ్యవసాయ రుణాల మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తులసి రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు మల్లెం విజయభాస్కర్, నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి-కడప మధ్య షటిల్ బస్ సర్వీసులు ప్రారంభించాలి

**ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేసిన గాలి హరిప్రసాద్**



**వేంపల్లె,జూలై08.అక్షర టైమ్స్:-** ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి పట్టణం నుంచి కడప జిల్లా కేంద్రానికి షటిల్ బస్ సర్వీసులను ప్రారంభించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ కోరారు. ఈ మేరకు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. రామచంద్రారెడ్డితో కలిసి పులివెందుల ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ, వేంపల్లి నుంచి కడపకు విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, రోగులు తదితరులు నిత్యం రాకపోకలు సాగిస్తున్నప్పటికీ షటిల్ బస్ సర్వీసులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేంపల్లి--కడప మధ్య షటిల్ బస్ సర్వీసులను తక్షణమే ప్రారంభించాలని కోరినట్లు చెప్పారు. అలాగే కొంతమంది డ్రైవర్లు ప్రయాణికులు చేయి చూపించినప్పటికీ బస్సులను ఆపకుండా వెళ్లిపోతున్నారనే ఫిర్యాదులను కూడా డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్, ప్రయాణికుల అవసరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, వేంపల్లి--కడప మధ్య షటిల్ బస్ సర్వీసుల ప్రారంభానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు గాలి హరిప్రసాద్ తెలిపారు.

# వైయస్సార్ సేవల చిరస్మరణీయం ప్రజల గుండెల్లో శాశ్వత స్థానం : మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి



**ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత: డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి**

**వైఎస్సార్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ.. రక్తదాన శిబిరం,సేవా కార్యక్రమాలు**

**టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ పై ఫైర్ అయిన మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి**





**ఆదోని,జూలై08.అక్షర టైమ్స్:-** ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డిని, మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి కొనియాడారు. వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా బుధవారం ఆదోనిలో వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సీ.హెచ్. లోకేశ్వరి, వైఎస్సార్‌సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ రెడ్డి సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు రక్తదానం చేయగా, వారికి మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి పండ్లు పంపిణీ చేసి అభినందించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన ఏకైక మహానేత వైఎస్సార్ అని అన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు వైఎస్సార్ అని కొనియాడారు. ఆయన పేరు చెబితే ఇప్పటికీ పేదల గుండెల్లో అభిమానంతో కూడిన జ్ఞాపకాలు ఉన్నాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాలను ఆయన తనయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కొనసాగించారని, పేదల సంక్షేమం కోసం అనేక విప్లవాత్మక పథకాలు అమలు చేశారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆదోని అభివృద్ధికి విశేష కృషి చేశామని, ప్రజలు ఆ విషయాన్ని గుర్తుంచుకున్నారని అన్నారు. ఈ సందర్భంగాలిటీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మపై తీవ్రస్థాయిలో విమర్శలు కురిపించిన మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డిలి. కూటమి ప్రభుత్వానికి రెండేళ్ల పాలనలో చెప్పుకోదగ్గ విజయాలు లేకపోవడంతో వైఎస్సార్‌సీపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆధార్ మార్ఫింగ్, భూ కబ్జాలు, ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం అక్రమాలు పెరిగిపోయాయని ఆరోపించారు. తమపై కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కడతారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అడ్వకేట్ జీవన్‌సింగ్, వైఎస్సార్‌సీపీ మున్సిపల్ వింగ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షుడు కేపీ గిడ్డయ్య, వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు నల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, ఫయాజ్ అహ్మద్, చలపతి, కొండారెడ్డి కిషోర్, అశోక్, పార్టీ నాయకులు , గంగాధర్, అలసందుగుత్తి సోము, ఏసేబు, ఆరేకల్ హనుమేష్, కుప్పగల్ రంగస్వామి, వెంకటేష్, వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల మండల అధ్యక్షుడు హనుమంతరెడ్డి, గణేకల్లు ఉచిరప్ప, బుడ్డయ్య, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాఠశాల మైదానం అక్రమణపై విద్యార్థి సంఘాల ధర్నా

**బెదిరింపు వ్యాఖ్యలపై అగ్రహం..**

**ఎస్పీ విద్య శ్రీ కి ఫిర్యాదు చేసిన విద్యార్థి సంఘాల నాయకులు**






**ఆదోని,జూలై08.అక్షర టైమ్స్:-** ఆదోని మండలంలోని దొడ్డన గేరి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నందు 11 సెంట్లు స్థలాన్ని కబ్జా చేసిన టిడిపి మండల అధ్యక్షుడు శివప్ప ను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యు డిఎస్ఎఫ్, పిడిఎస్ఓ ఆర్, పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణం నందు ఆయన కబ్జా చేసిన స్థలంలో ధర్నా చేయడం జరిగింది . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ షాబీర్ భాష, పిడిఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి సోమశేఖర్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉదయ్, లు మాట్లాడుతూ ఆదోని మండలంలో దొడ్డనగిరి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నందు అదే గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షుడు శివప్ప 11 సెంట్లు స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేయడం జరిగిందన్నారు, అక్రమ కట్టడాన్ని తొలగించాలని ఈ అంశం పైన మొన్నటి రోజున సబ్ కలెక్టర్ గారికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దాని ఉద్దేశించి నిన్నటి రోజున టిడిపి మండల అధ్యక్షుడు శివప్ప ఎవడు ధర్నాలు రాస్తారోకలు చేసేది ని విద్యార్థి సంఘాలను దుర్భాషలాడుతూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తే కాలు చేతులు నరుకుతా అని బెదిరింపులు మీడియా ముఖ్యంగా ఆయన చెప్పాడు విద్యార్థి సంఘాలుగా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తుంటాం అని శివప్ప చేసినటువంటి మాటలను వ్యతిరేకిస్తూ స్కూల్ ఆవరణంలో ఆయన కబ్జా చేసిన స్థలంలో వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఇంత అక్రమాలకు పాల్పడిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు ఆదోని టిడిపి ఇన్చార్జ్ నాయకులకు ఏం కనిపించడం లేదా అన్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి శివప్ప పైన సుమోటో కేసు నమోదు చేసి ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మరి ముఖ్యంగా కూటమి నాయకులు శివప్ప నుపార్టీ నుండి భర్త రఫ్ చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అనంతరం శివప్ప నువెంటనే అరెస్టు చేయాలని పెద్ద తుంబలం ఎస్పై అయినటువంటి విద్య శ్రీ కి కంప్లైంట్ ఇవ్వడం జరిగింది లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్, కోశాధికారి శేఖర్, డిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాలు ఆర్పీఎస్ఎఫ్ నాయకులు ప్రదీప్, జై భీమ్ యూత్ నాయకులు ఎస్.కె కుమార్, జై భీమ్ సాయి, నాయకులు ఏ బెల్, కాజా, వినయ్, పాఠశాల పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## మారం శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు అల్పాహార విందులో వైఎస్సార్సీపీ నేతలు

**మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి**



**వేంపల్లె,జూలై08.అక్షర టైమ్స్:-** వైఎస్సార్సీపీ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మారం శ్రీకాంత్ రెడ్డి ఆహ్వానం మేరకు సత్యసాయి జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యే అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారం శ్రీకాంత్ రెడ్డి నాయకులకు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నాయకులు పరస్పరం చర్చించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రచార కమిటీ జనరల్ సెక్రటరీ వీర ప్రతాప్ రెడ్డి, నందిపల్లి మాజీ సర్పంచ్ మారం సులోచన, ఎంపీటీసీ భారతి, రాష్ట్ర మాజీ మైనింగ్ డైరెక్టర్ సల్మా, వైఎస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

## అసలు మనకు నిద్ర ఎందుకు అవసరం..? రోజూ తగినన్ని గంటలపాటు నిద్రించకపోతే ఏమవుతుంది..?



నిద్ర అనేది మనషి శరీరానికి అత్యవసరం. సరైన మోతాదులో నీళ్లను తాగడం, వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ఎంత అవసరమో రోజూ తగినన్ని గంటల పాటు నిద్రించడం కూడా అంతే అవసరం. నిద్రించడం వల్ల మెదడు పునరుత్తేజం చెందుతుంది. మెదడు కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. రోజంతా మనం చేసే పనులను జ్ఞాపకాల రూపంలో మెదడు భద్రపరుచుకునేందుకు నిద్ర ఉపయోగపడుతుంది. మన జ్ఞానం, తెలివితేటలు, నైపుణ్యాలను మెరుగు పరిచేందుకు మెదడుకు నిద్ర అవసరం అవుతుంది. నిద్ర వల్ల శరీరం కూడా తన భాగాలకు తాను మరమ్మత్తులు చేసుకుంటుంది. ముఖ్యంగా కణజాలాలు మరమ్మత్తులకు గురవుతాయి. కండరాలు, కణాలు నిర్మాణమవుతాయి. నిద్ర వల్ల శరీరం వ్యర్థాలను సులభంగా బయటకు పంపిస్తుంది. హార్మోన్లు సక్రమంగా పనిచేస్తాయి. రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. ఇలా నిద్ర వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. అనేక సమస్యలు.. అయితే రోజూ తగినన్ని గంటలపాటు కచ్చితంగా నిద్రించాల్సి ఉంటుంది. నిద్ర అనేది వ్యక్తిని, వయస్సును, వాతావరణ పరిస్థితులను బట్టి ఒక వ్యక్తి రోజుకు ఎన్ని గంటలపాటు నిద్రించాలి అనే సమయం మారుతుంది.

## మహానేతకు వైఎస్ జగన్ ఘన నివాళులు

**మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం**

**మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**







**వేంపల్లె,జూలై08.అక్షర టైమ్స్:-** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి వైఎస్ విజయమ్మ, సతీమణి వైఎస్ భారతితో కలిసి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తండ్రిని స్మరించుకుంటూ మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం అంటూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భావోద్వేగాన్ని వ్యక్తం చేశారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు జోహార్ వైఎస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వారందరినీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, డా. దాసరి సుధ, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాసులు, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, వేంపల్లె జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జేబులో పట్టే మల్టీప్లగ్



ఇంట్లో ఎన్నెన్నో గాడ్జెట్స్ వాడుతుంటాం. దాంతో ఎప్పుడూ పవర్ సాకెట్స్ కొరత ఉంటుంది. ఒక్కో పరికరానికి ఒక్కోరకం ప్లగ్ అవసరం పడుతుంది. అలాంటి సమయంలో.. జీఎం కంపెనీ అందిస్తున్న ఈ 3 పిన్ 6 ఏఎంపీ యూనివర్సల్ మల్టీప్లగ్ ట్రావెల్ అడాప్టర్ మంచి ఆప్షన్. ఇది కేవలం ఇంటికే కాదు, ప్రయాణాలకు కూడా పర్‌ఫెక్ట్‌గా సూటవుతుంది. స్టూడెంట్స్‌కి, ఎప్పుడూ ప్రయాణాలు చేసేవారికి, ఇంట్లో ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్, నైట్ ల్యాంపులు లాంటివన్నీ ఒకే దగ్గర కనెక్ట్ చేయాలనుకునే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. యూనివర్సల్ కనెక్టివిటీ దీంట్లో ప్రత్యేకత. ఇందులో రెండు ఇంటర్నేషనల్ సాకెట్స్ ఉంటాయి. అంటే.. విదేశాల నుంచి తెచ్చుకున్న ఫోన్ చార్జర్లు, కెమెరా చార్జర్లు లాంటివి కూడా దీనికి ఈజీగా కనెక్ట్ చేయొచ్చు. ఈ అడాప్టర్‌లో ఇన్-బిల్ట్ సర్జ్ ప్రొటెక్టర్ ఉంది. వోల్టేజ్‌లో హెచ్చుతగ్గులు ఉన్నా.. మీ ఖరీదైన ల్యాప్‌టాప్‌లు, మొబైల్స్‌కి ఎలాంటి డ్యామేజ్ కాదు. ఇది చాలా కాంపాక్ట్, లైట్‌వెయిట్ కూడా. దీన్ని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎక్కడైనా వాడొచ్చు.